క్లుప్తంగా

అసిస్టెంట్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ రూరల్ : మండలంలోని చౌడారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అసిస్టెంట్ కుక్ పోస్టుకు అర్హత కలిగిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఓ రాణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టును కాంట్రాక్ట్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. 7వ తరగతి ఉత్తీర్ణత ఉండాలని, వీరికి నెలకు రూ.9,750 వేతనం ఉంటుందన్నారు. జనగామ మండలానికి చెందిన అర్హత గల మహిళా అభ్యర్థులు నేటి(సోమవారం) సాయంత్రం వరకు దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 90109 31250, 89850 27380 నంబర్లలో సంప్రదించాలన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



జనగామ : రాష్ట్ర విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ నూతన క్యాలెండర్‌ను అసెంబ్లీ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించగా, జనగామ జిల్లా కార్యవర్గం హాజరయ్యారు. సంఘం జిల్లా కన్వీనర్ రంగు లక్ష్మణాచారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారోజు రామేశ్వరాచారి, కోశాధికారి కాలూరి మల్లికార్జునాచారి, ఐల మధుసూదనచారి, తంగళ్లపల్లి పాండు రంగచారి, అడ్లూరి జగత్ రక్షణచారి, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక



రామస్వామి

జఫర్‌గఢ్ : మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన నాయిని రామస్వామి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సలహాదారుడిగా ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా తన ఎన్నికకు సహకరించిన సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు రామస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గోపా మండల అధ్యక్షుడిగా మనోహర్‌గౌడ్



స్టేషన్‌ఘన్‌పూర్ : గోపా (గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) మండల అధ్యక్షుడిగా డివిజన్ కేంద్రానికి చెందిన గట్టు మనోహర్‌గౌడ్ ఎన్నికయ్యారు. గోపా మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా అనిల్, కోశాధికారిగా ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా చంద్రమౌళి, నరేందర్, వినోద్, కార్యదర్శులుగా సదానందం, పరశురాములు, అరుణ్, రంజిత్, కార్యవర్గ సభ్యులుగా నవీన్‌కుమార్, కుమారస్వామి, పూర్ణచందర్ ఎన్నికయ్యారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా సోమేశ్వర్



పాలకుర్తి టౌన్ : ఆర్యవైశ్య మహాసభ, వాసవీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడిగా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన నాగమళ్ల సోమేశ్వర్‌ను నియమిస్తూ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ ఆదివారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమేశ్వర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల ఆర్యవైశ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

సన్మానం



పాలకుర్తి : బీజేపీ మండల అధ్యక్షుడిగా నియామకమైన బమ్మెర గ్రామానికి చెందిన మారం రవికుమార్‌ను ఆదివారం శాతపురంలో ఆ పార్టీ నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తనపై ఎంతో నమ్మకంతో నియమించినందుకు బాధ్యతగా పనిచేస్తానని అన్నారు. అన్ని గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులను బలోపేతం చేస్తూ పార్టీని అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు, అరగంట వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఇటికాల సోమాజి, బొందుగుల రాము, మండల ఉపాధ్యక్షుడు బొందుగుల కనకరాజు, ఏనుగల ప్రశాంత్, లక్ష్మణ్, వెంకన్న, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వరుస దొంగతనాలు

బచ్చన్నపేట : మండలంలో దొంగలు రెచ్చిపోతూ వరుస చోరీలకు పాల్పడుతున్నారు. శనివారం రాత్రి మండలంలోని తమ్మడపల్లి సమీపంలో శ్రీనివాస్‌రావు వ్యవసాయ బావి వద్ద మామిడి తోటకు చుట్టిన దాదాపు రెండు క్వింటాళ్ల ఇనుప జాలీని కత్తిరించి అపహరించుకుపోయారు. దాని విలువ రూ.50 వేలు ఉంటుందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే నాగిరెడ్డిపల్లికి చెందిన షేక్ ఖాసీంబీ మహిళ మండలంలోని కొడవటూర్‌లో గల గుట్ట వద్ద బండలు కట్ చేయడానికి జనరేటర్ అమర్చగా రెండు రోజుల క్రితం అది చోరీకి గురైంది. దాని విలువ రూ.1.50 లక్షలు ఉంటుందని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

శిథిలావస్థలో అతిథిగృహం

- అసాంఘిక శక్తులకు అడ్డాగా గెస్ట్‌హౌస్
- ప్రభుత్వ ఆస్పత్రి, మూత్రశాలలు నిర్మించాలి



బచ్చన్నపేట చౌరస్తాలో ఉన్న అతిథిగృహం

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని చౌరస్తాలో నిజాం కాలంలో సేదదీరడానికి చేర్యాల, ఆలేరు, జనగామ పట్టణాలకు 17 కిలోమీటర్ల దూరంలో దాదాపు రెండెకరాల స్థలంలో ఈ అతిథి గృహాన్ని నిర్మించారు. ప్రధాన చౌరస్తాలోని అతిథి గృహం పదేళ్లుగా వినియోగంలో లేకపోవడంతో అక్కడికి ఎవ్వరూ వెళ్లడం లేదు. దీంతో భవనం శిథిలావస్థకు చేరుకొని, పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగి చెత్తా చెదారాన్ని కూడా అందులోనే వేస్తున్నారు. వర్షాలు కురిస్తే భవనం ఎప్పుడు కూలుతుందో అర్థంకానీ పరిస్థితి. పందులు, కుక్కలకు ఆవాసంగా అతిథి గృహం మారింది. మల, మూత్ర విసర్జనతో పాటు చుట్టు పక్కల చిరువ్యాపారులు వేస్తున్న కవర్లు, వ్యర్థాలతో నిండి కంపు కొడుతోంది. ఈగలు, దోమలకు నిలయంగా మారి చుట్టు పక్కల ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. అలాగే రాత్రి వేళ మద్యం ప్రియులు ఖాళీ బాటిళ్లను పగులగొడుతూ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోంది. మండల కేంద్రంలో పబ్లిక్ మూత్రశాలలు లేకపోవడంతో పలు గ్రామాలకు వెళ్లే ప్రయాణికులు ఇక్కడే మూత్రవిసర్జన చేస్తున్నారు. మండల కేంద్రానికి వచ్చిన పలువురు ప్రముఖ నాయకులకు బస చేయడానికి వసతి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి శిథిల భవనాన్ని కూల్చివేసి అదే స్థలంలో నూతన భవనాన్ని, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ ఆస్పత్రిని, పబ్లిక్ మూత్రశాలలను కూడా నిర్మించాలని మండల వాసులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయాలి



అతిథిగృహం స్థలంలో నూతన భవనంతో పాటు ప్రభుత్వ ఆస్పత్రిని కూడా నిర్మించాలి. ఆస్పత్రి ఊరికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో చాలా మంది అక్కడికి వెళ్లలేక పోతున్నారు. ఈ భవనాలకు ఒక్కో ఎకరం స్థలాన్ని కేటాయించాలి. వృద్ధులు, ఇతరులు అనారోగ్య సమస్యలతో ఆస్పత్రికి వెళ్లేందుకు సులువుగా ఉంటుంది.

– నల్లగోని బాలకిషన్‌గౌడ్, గ్రామస్తుడు

నూతన భవనం నిర్మించాలి



నిజాం కాలంలో నిర్మించిన అతిథి గృహంలో పర్యటనకు వచ్చే నాయకులు అందులోనే విడిది చేస్తారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉండడంతో దాన్ని కూల్చి అక్కడే నూతన భవనం నిర్మించాలి. శుభ్రం చేసే వారు కూడా లేకపోవడంతో వర్షాకాలం వస్తే కూలిపోతుంది. చెత్తా, చెదారాన్ని పోయకుండా చూడాలి.

– దిడ్డిగ రమేశ్, గ్రామస్తుడు, బచ్చన్నపేట

‘నిధులు మంజూరు చేయాలి’



కడియంను కలిసిన రెడ్డి సంఘం నాయకులు

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాలలో రెడ్డి కమ్యూనిటీ భవనాన్ని నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడాల లింగారెడ్డి, యాదవరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని విన్నవించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి తక్షణమే భవన నిర్మాణానికి ఎంపీ నిధులను మంజూరు చేయిస్తున్నట్లు హామీ ఇచ్చారు.

దేవాదుల నీటిని అందించాలి

ధర్మసాగర్ నుంచి మల్లన్నగండికి వెళ్లే పెద్ద పైపులైన్ 49 గేట్ వాల్వ్ ద్వారా సాగునీటిని విడుదల చేస్తే మల్కాపూర్ గ్రామంలోని ఎస్‌ఈ కుంట నిండుతుందని ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గ్రామ రైతులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు.

సర్వే పారదర్శకంగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

స్టేషన్‌ఘన్‌పూర్/జఫర్‌గఢ్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో అధికారులు సర్వేను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లిలో, జఫర్‌గఢ్ మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే చేపడుతున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. సర్వేను పారదర్శకంగా, బాధ్యతగా చేపట్టాలని ఆదేశించారు. అర్హులకు న్యాయం జరిగేలా సర్వే చేపట్టాలని, సర్వేలో అధికారులు, సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘన్‌పూర్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఆర్‌ఐ కొలిపాక శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి తిరునగరి శ్రీకాంత్, ఏఓ చంద్రన్‌కుమార్, జఫర్‌గఢ్ మండల ప్రత్యేక అధికారి రాధాకిషన్, తహసీల్దార్ శంకరయ్య, ఎంపీడీఓ సుమన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీద్దాం

- ప్రతి నిరుపేద కుటుంబానికి పథకాలు అందేలా చూడాలి
- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



జనగామ: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి

జనగామ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై పట్టు సాధించలేక చతికిలబడి, అభివృద్ధిని ముందుకు నడిపించలేని దయనీయ స్థితిలో ఉందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం యశ్వంతాపూర్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో తరిగొప్పుల, నర్మెట మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఘోరంగా విఫలమైందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాలను పేద కుటుంబాలకు అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా ముందుకు సాగుతూ ప్రభుత్వాన్ని నిలదీస్తూ, పార్టీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పథకాల అమలులో నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

జనగామ జిల్లా కేంద్రంలో తెలంగాణ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, ఎం.ప్రశాంత్, శ్రీకాంత్, మణి, నవీన్, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జీవితం ఆదర్శనీయం: ఎమ్మెల్యే

జనగామ రూరల్ : అంబేడ్కర్ జీవిత పాఠాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలోని 14వ వార్డులో కౌన్సిలర్ పేర్ని స్వరూప ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆదివారం ఆవిష్కరించారు. విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు



చిల్పూరు : బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ గర్భగుడిలో మూలమూర్తుల అలంకరణకు చేయూతనిచ్చిన భక్తులు ఆదివారం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావులు మాట్లాడుతూ ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ముగింపు వరకు మూలమూర్తుల అలంకరణ దాతలు దూడం శ్రీనివాస్–మాధవి, అశోక్–పద్మావతిలు రూ. 40వేలు, ఆకుల సందీప్‌రెడ్డి–రచన రూ.20 వేలు, రామకృష్ణ–దుర్గాభవాని రూ.15 వేలు, గనగోని రాంచందర్–సుజాత, ఆకిటి అంజిరెడ్డి–అనిత, పరిగిన శ్రీధర్‌లు ఒక్కొక్కరు రూ.10 వేల చొప్పున, విజయగిరి వేణుగోపాల్–పావని రూ. 5 వేలు అందజేసినట్లు తెలిపారు. పూజల అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఉన్నారు.

‘కఠినంగా శిక్షించాలి’

జనగామ రూరల్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిసెంబర్ 21న గెజిటెడ్ ఉపాధ్యాయుడు రాములుపై దాడి చేసి వారిని కఠినంగా శిక్షించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రావు, వెంకటేష్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తుక్కుగూడ ఘటనకు నిరసనగా సోమవారం అన్ని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎస్సై నైనాల నగేష్



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎస్సై నగేష్

నర్మెట : విద్యార్థులు, యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎస్సై నైనాల నగేష్ పేర్కొన్నారు. బంజారాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి మూడ్రోజుల పాటు మండల కేంద్రంలోని చైతన్య పాఠశాలలో నిర్వహించనున్న జిల్లా స్థాయి కబడ్డీ పోటీల వాల్‌పోస్టర్లను ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. యువత వ్యసనాలకు బానిసలు కావొద్దని ఉజ్వల భవిష్యత్తు బాటలు వేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రమేశ్, యువజన జిల్లా అధ్యక్షుడు మోహన్ నాయక్, మండల శాఖ అధ్యక్షుడు బానోత్ రమేశ్, ఉపాధ్యక్షుడు సుమన్, నాయకులు నేతావత్ అరుణ్, సురేష్, విద్యార్థి విభాగం నాయకులు గణేష్, సురేష్, కృష్ణ, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



సమావేశంలో మాట్లాడుతున్న సురేష్‌నాయక్

కొడకండ్ల : అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ పేర్కొన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26వ తేదీనుంచి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను అమలు చేయనుందని, ఈ నేపథ్యంలో ప్రస్తుతం జాబితాలో పేరు రాలేదని నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. జాబితాలో పేరు లేని వారు కూడా 21వ తేదీనుంచి 25వ తేదీ వరకు గ్రామాల్లో నిర్వహించే గ్రామసభల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని, అలాగే ఎంపీడీఓ కార్యాలయంలోని ప్రత్యేక కేంద్రంలో కూడా దరఖాస్తులు ఇవ్వొచ్చని తెలిపారు. ప్రతి నిరుపేద సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొనేలా పార్టీ నాయకులు, శ్రేణులు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ యాకయ్య, భిక్షపతి, రవిందర్, మధుసూదన్, అమరేందర్‌రెడ్డి, వెంకన్నతో పాటు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌కు పూర్వవైభవం



పాలకుర్తి బస్ స్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు

పాలకుర్తి టౌన్ : మండల కేంద్రంలోని బస్ స్టాండ్ ప్రాంగణం ఆదివారం ప్రయాణికులతో రద్దీగా కనిపించింది. పాలకుర్తిలో బస్ స్టాండ్ ఉన్నప్పటికీ ప్రైవేట్ వాహనాల పోటీని తట్టుకునేందుకు ఆర్టీసీ అధికారులు మండలంలోని రాజీవ్ చౌరస్తాలో వివిధ రూట్లకు వెళ్లే ఆర్టీసీ బస్సులను పార్కింగ్ చేసి ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నారు. అయితే రోడ్డుపైనే బస్సులు పార్కింగ్ చేయడంతో అక్కడ ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దీంతో పాలకుర్తి సీఐ గట్ల మహేందర్‌రెడ్డి ఆర్టీసీ అధికారులతో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బందిని నియమించి బస్సులను ఆర్టీసీ బస్‌స్టాండ్‌కు పంపించడంతో ప్రయాణికులతో రద్దీగా మారి పూర్వ వైభవం వచ్చింది. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తు పోలీసులను అభినందిస్తున్నారు.

పుట్‌పాత్‌పై వాహనాలు, షాపులు పెట్టొద్దు

మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో పుట్‌పాత్‌పై ఎలాంటి షాపులు, బైక్ పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై లింగా రెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్ చౌరస్తాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రెండు రోజుల నుంచి రాజీవ్ చౌరస్తాలో బస్సులు, ఇతర వాహనాలు పార్కింగ్ చేయకుండా బస్సులను బస్టాండ్‌కు వెళ్లేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. వాహనాలను షాపుల ఎదుట పార్కింగ్ చేయకుండా యాజమానులు పోలీసులకు సహకరించాలని ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



చిల్పూరు: నగదు అందజేస్తున్న దామోదర్

జనగామ రూరల్ : జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామానికి చెందిన ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు మచ్చ వెంకటేష్ ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం వెంకటేష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధితులను పరామర్శించారు. అలాగే పట్టణానికి చెందిన సరస్వతి మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

రఘునాథపల్లి : గోవర్ధనగిరికి చెందిన కాంసాని వజ్రమ్మ (90) ఆదివారం అనారోగ్యంతో మృతిచెందింది. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి వజ్రమ్మమృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు.

లింగాలఘణపురం : మండలంలోని వడిచర్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహ్మలు తండ్రి కృష్ణమూర్తి (75) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాగా కృష్ణమూర్తి మృతదేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేతో పాటు మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, డైరెక్టర్ నీలం మోహన్, మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గండి మంగమ్మ, అంజనేయులు, శ్రీనివాసు ఉన్నారు.

బియ్యం అందజేత

రఘునాథపల్లి : మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన ఉల్లోజు సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా ఆదివారం ఆయన దశదినకర్మకు అదే గ్రామంలోని శివసాయి స్టోన్ క్రషర్ యజమాన్యం బియ్యం అందజేసి దాతృత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

ఆర్థికసాయం

చిల్పూరు : మండలంలోని చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన ఆమంచ యాదమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. కాగా బాధిత కుటుంబానికి గ్రామ మార్కండేయ పద్మశాలి పరపతి సంఘం తరపున ఆర్థికసాయంగా రూ.25 వేలు అందజేశారు. సంఘం అధ్యక్షుడు గజ్జెల దామోదర్, కుమారస్వామి, నాగభూషణం, రఘునాథ్, సుధాకర్, సంతోష్, జ్ఞానేశ్వర్, సామల రాములు, రామస్వామి, నారాయణ పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన గోనెగొళ్ల మాతమ్మ అనారోగ్యంతో బాధపడుతోంది. కాగా అదే గ్రామానికి చెందిన సామాజిక సేవాకర్త కోడూరి శివకుమారగౌడ్ ఆదివారం మాతమ్మను పరామర్శించి ఆస్పత్రి ఖర్చులకు రూ.5,000ల నగదు అందజేశారు. వడ్ల నరహరి, సోమయ్య, శ్రీకాంత్, రాములు పాల్గొన్నారు.

కొడకండ్ల : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అందె సోమయ్య రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ తదితరులు సోమయ్యను పరామర్శించారు. యాకయ్య, భిక్షపతి, అమరేందర్‌రెడ్డి, వెంకన్న, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

‘మాదిగలు అస్థిత్వాన్ని కాపాడుకోవాలి’



స్టేషన్‌ఘన్‌పూర్: నినాదాలు చేస్తున్న నాయకులు



జఫర్‌గఢ్ : డప్పుచప్పుళ్లతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : ఎస్సీల వర్గీకరణ, మాదిగలు అస్థిత్వాన్ని కాపాడేందుకు మాదిగ, మాదిగ ఉపకులాలు ఐక్యం కావాలని మాజీ జెడ్పీటీసీ మారపాక రవి, అంబేడ్కర్ సంఘాల రాష్ట్ర కోర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్ పేర్కొన్నారు. ఎస్సీల వర్గీకరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 7న చేపట్టనున్న ‘లక్ష డప్పులు– వేల గొంతులు’ సభకు సంబంధించి సన్నాహక కార్యక్రమాన్ని ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఆదివారం చేపట్టారు. ఈ మేరకు రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలు, దళిత సంఘాలకు చెందిన మాదిగ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌరస్తా నుంచి అంబేడ్కర్ చౌక్ వరకు డప్పు చప్పుళ్లతో పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు తాటికొండ సురేష్‌కుమార్, కనకం గణేష్, కలకోల యాదగిరి, గాదె పృథ్వీ, గుర్రం యాదగిరి, అయోధ్య, జగన్, చింత శ్రీను, గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి

జఫర్‌గఢ్ : ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన ‘లక్ష డప్పులు..వేలగొంతులు సభను జయప్రదం చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు, మాదిగలు కలసి ఆదివారం మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. వడ్డెగూడెం ఎస్సీ కాలనీ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు డప్పు చప్పుల్లతో ర్యాలీ తీశారు. అనంతరం ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తాటికాయల చిరంజీవి, చింత ఎల్లస్వామి, తాటికాయల హరికృష్ణ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చేందుకు గాను మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో లక్ష డప్పులు, వేల గొంతులతో హైదరాబాద్‌లో నిర్వహించనున్న సభకు మాదిగలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇల్లందుల బాబు, తాటికాయల సాయిలు, బొడ్డు నరేందర్, మారపల్లి మహేందర్, ధర్మయ్య, మారపల్లి బాబు, మాజీ ఎంపీటీసీ తాటికాయల ఎల్లయ్య, బొజ్జ సోమయ్య, యాకస్వామి, బాబు, మురళి, వెంకటయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జనగామ రూరల్ : జిల్లా కేంద్రంలోని గణేశ్‌వాడ యూపీఎస్‌లో 1998–1999 సంవత్సరంలో ఏడో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాడు పాఠశాలలో గడిపిన స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జనార్దన్, ఆంజనేయులు, ప్రభాకర్, చంద్రకళ, అన్నపూర్ణ, జయలత, అరుణ పాల్గొన్నారు.